# హైదరాబాద్ కేంద్రంగా జరగబోయే 72వ ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలి. పి ఓ డబ్ల్యు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 25

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ కేంద్రంగా జరగబోయే ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించవద్దని కోరుతూ ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుతిరుపతమ్మఊకేపద్మలు మాట్లాడుతూ... తెలంగాణ ప్రతిష్టను ఇనుమడిరప చేయడానికి అనేక మార్గాలు వుండగా మహిళలకు అవమానకరమైన, ప్రదర్శన వస్తువుగా సామ్రాజ్యవాద మార్కెట్‌కు ప్రయోజనాలు చేకూర్చే యీ పోటీలకు హైదరాబాద్ వేదిక కావడం సిగ్గుపడాల్సిన విషయం.




నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు మద్యం, మాదకద్రవ్యాల నియంత్రణ, మహిళల భద్రత, హింసలపై నిరోధానికి చర్యలు కూడా తీసుకోలేని ప్రభుత్వాలు, కుల దురహంకార హత్యలు, అప్పుల భారంతో కుటుంబాలకు కుటుంబాలే ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు, పసిపిల్లలపై అమానుష అత్యాచారాలు ,అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థ, ఆచార్యులు లేని విశ్వవిద్యాలయాలు, ఎండుతున్న పంట పొలాలు, రైతుల ఆత్మహత్యలు వంటి అనేక సమస్యల పరిష్కారానికి కనీస చర్యలు తీసుకోలేని ప్రభుత్వాలు ప్రజల దృష్టిని మళ్లించడానికి కార్పొరేట్ కంపెనీల లాభాల కొరకు మాత్రమే ఉపయోగపడే యీ ప్రపంచ సుందరి పోటీలకు కోట్లాది రూపాయలను వ్యయం చేయటం దుర్మార్గమైనది. స్త్రీలశరీరాలకుకొలతలు విధించి, నగ్న ప్రదర్శనలతో తమ సౌందర్య ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఉపయోగపడే ఈ అందాల పోటీలను నిర్వహించడం,దేశ ప్రతిష్టను దిగజార్చే చర్య. శ్రమ సామర్ధ్యాలు, క్రీడా ప్రతిభలు ,సాంకేతిక, మేధో నైపుణ్యాలు, వృత్తి సామర్థ్యాలు పెంపొందే శిక్షణలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయటం, ఆరోగ్యకరమైన పరిసరాలు, పని స్థలాల్లో భద్రత, విద్య, వైద్య సౌకర్యాలు, వ్యాయామం, గ్రంథ పఠనం వంటి అలవాట్లవైపు స్త్రీలను యువతి యువకులను ప్రోత్సహించి తగిన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే!ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం, శారీరక శ్రమ వల్లనే నిజమైన, శ్రమైక్య సౌందర్యం కలుగుతుంది తప్ప కృత్రిమ లోషన్లు, క్రీములు, ఫ్యాషన్ల పేరుతో వేసుకునే దుస్తుల వల్ల కాదనే విషయాన్ని పిల్లలకు నేర్పించాలి. నిరర్థక, అనుత్పాదక కార్యకలాపాల కొరకు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడం దేశాభివృద్ధికి ఆటంకం. సామ్రాజ్యవాద విస్తరణలో భాగంగా జరిగే యీ ప్రపంచ సుందరి పోటీలు వ్యాపార ఉత్పత్తులను అమ్ముకోవడానికి రూపొందించబడి, మిస్ వరల్డ్ కిరీటాన్ని ఎరగా చూపి, మొత్తం భారతీయ స్త్రీలను సౌందర్యసాధనాలక వినియోగదారులుగా మార్చడమే యీ వేడుక వెనక వున్న కుట్రగా భావిస్తున్నాము. మహిళలను వినియోగ వస్తువుగా తయారుచేసే ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం

# మానవత్వం చాటుకున్న పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శిబానోత్ దేవేందర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 25

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో రైతే దేశానికి వెన్నెముక. వారు విత్తిన ప్రతి గింజ మన అందరి జీవితానికి ఆధారభూతం. అయితే, రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని, వారికి అవసరమైన సహాయం అందించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత. ఇటువంటి సంఘటనే కొరవి మండలం బంచరాయితండ బ్రిడ్జ్ వద్ద చోటు చేసుకుంది. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ తన మానవత్వాన్ని మరోసారి నిరూపించుకున్నారు.

రాత్రివేళ రహదారిపై మిర్చి బస్తాలు %–% బాధ్యతగా స్పందించిన దేవేందర్

సోమవారం రాత్రి, టీ ఎస్ –26– టి ఏ –1611 నంబరు గల వాహనం మిర్చి లోడుతో గార్ల మండలం పోచారం గ్రామం నుండి బయలుదేరి బయ్యారం మీదుగా మహబూబాబాద్ వెళ్తుండగా, కొరవి మండలం బంచరాయితండ బ్రిడ్జ్ వద్ద ప్రమాదవశాత్తూ మూడు మిర్చి బస్తాలు రహదారిపై పడిపోయాయి. రైతు సుఖారా వెంకటేశ్వర్లు ఎంతగానో శ్రమించి పండించిన పంటను కోల్పోయే ప్రమాదం ఏర్పడింది.



అయితే, అదే సమయంలో బయ్యారం నుండి బంచరాయితండకు వెళ్తున్న పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ రహదారిపై పడివున్న బస్తాలను గమనించారు. రైతుల కష్టాన్ని అర్థం చేసుకున్న ఆయన, ఆ బస్తాలను రహదారిపై విడిచిపెట్టకుండా ఆటోలో భద్రపరిచారు. వెంటనే కొరవి మండల పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆయన స్పందన చూసి, నిజంగా సమాజానికి సేవ చేయాలనుకునే వ్యక్తి ఎవరో అర్థమయ్యేలా చేసింది.

పోలీసులసమయోచితచర్య %–% రైతుకు న్యాయం.

పోలీసుల నుండి సమాచారం అందుకున్న కానిస్టేబుల్ రమేష్ కూడా వెంటనే స్పందించి పెద్దతండకు చేరుకొని బస్తాలను అక్కడ భద్రంగా ఉంచారు. "ఈ మిర్చి బస్తాలు ఎవరికైతే చెందినవో వారు వచ్చి తీసుకెళ్లవచ్చు" అని పోలీసులు ప్రకటించారు.

ఈ సమాచారం తెలుసుకున్న రైతు సుఖారా వెంకటేశ్వర్లు పోలీస్ స్టేషన్‌కు వచ్చి, తన మిర్చి బస్తాలు కిందపడిపోయినవేనని తెలిపారు. వెంటనే పిడిఎస్యు జిల్లా కార్యదర్శి దేవేందర్, కానిస్టేబుల్ రమేష్, కలిసి పూర్తిగా విచారణ జరిపి, రైతు వెంకటేశ్వర్లుకి బస్తాలను అప్పగించారు.

మానవత్వానికి నిలువెత్తు ఉదాహరణ

ఈ సంఘటనలో బానోత్ దేవేందర్ తక్షణ స్పందన, బాధ్యతాయుతమైన చర్య, రైతుల పట్ల ఉన్న గౌరవం స్పష్టంగా కనిపిస్తుంది. రైతులకు అండగా నిలిచి, వారి కష్టం వృథా కాకుండా చూడటంలో ఆయన చూపిననిజాయితీ, సమర్థత నిజంగా ఆదర్శప్రాయం. ఇది మన సమాజంలో మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించే సంఘటన. ఇలాంటి నిస్వార్థ సేవా కార్యక్రమాలు మరింత మంది నాయకులకు, యువతకు ఆదర్శంగా నిలుస్తాయి. రైతులు దేశానికి వెన్నెముక అయితే, అలాంటి రైతులను కాపాడే దేవేందర్ వంటి నాయకులు సమాజానికి వెలుగులా ఉంటారు.అభినందనలు గొప్ప నాయకత్వానికి నిదర్శనం. పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ , కానిస్టేబుల్ రమేష్, రైతును ఆదుకోవడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు. ఇది ఒక చిన్న ఘటనలా కనిపించినా, దీని వెనుక ఉన్న ఔదార్యం చాలా గొప్పది. రైతుల కష్టాన్ని అర్థం చేసుకుని వారికి అండగా నిలిచే వ్యక్తులు ఉండటం మన సమాజానికి గర్వకారణం.

ఇలాంటి గొప్ప వ్యక్తులకు మనసారా అభినందనలు! సమాజంలో ప్రతి ఒక్కరూ ఇదే బాధ్యతతో వ్యవహరిస్తే, మన దేశ రైతులకు మరింత భరోసా లభిస్తుంది.

## గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించనున్న వేసవి శిక్షణా శిబిరాలు

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి.25

మహబూబాబాద్, జిల్లా లో తెలంగాణా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆద్వర్యంలో మే 1 నుండి 31, 2025 వరకు గ్రామీణ ప్రాంతాలలో వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహించనున్నారని ఈ శిక్షణా శిభిరాలకు 14 సం?ల లోపు బాల, బాలికలు అర్హులని, ఈ యొక్క వేసవి శిక్షణా శిభిరాలు ఉచితంగా నిర్వహించబడునని ఈశిభిరాలు నిర్వహించుటకు గాను జిల్లాలో అనుభవజ్ఞులైన సీనియర్ క్రీడాకారులు మరియు పి.డిలు, పి.ఈ.టిలు ఈ నెల 31 లోపు ధరఖాస్తు చేసుకోవచ్చునని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఓలేటి జ్యోతి నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

వేసవి శిక్షణా శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొనవలెనని, ఉదయం 6 గం? ల నుండి 8 గం? ల వరకు ప్రతి రోజూ శిక్షణ ఇవ్వటం జరుగుతుందని. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపి వారిని ఈ క్రీడలలో పాల్గొనేలా చేయాలని సూచించారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ,జమదగ్ని కళ్యాణ మహోత్సవం

### –హాజరైన గోలి పింగల్ రెడ్డి,గోలి నరేందర్ రెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.25)జనసముద్రం న్యూస్

బీబీనగర్ పట్టణకేంద్రంలోని ఇందిరమ్మా కాలనీకి చెందిన ఉడుత మైసమ్మ – నర్సింహా ముదిరాజ్ తమ స్వగృహంలో నిర్వహించిన శ్రీ రేణుక ఎల్లమ్మ,జమదగ్ని కళ్యాణ మహోత్సవానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండలం మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ.అక్బర్,నాయకులుకుశంగలమురళిముదిరాజ్,జోగినినవ్యశ్రీ,కుశంగల రామ్,లక్ష్మణ్,ఉడుత బాలకృష్ణ,ఉడుత దయాకర్,ఉడుత మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణకు గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులకు ఆహ్వానం

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.25)
జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య విగ్రహ ఆవిష్కరణకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండలం మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి దంపతులను కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి,ఆహ్వానించిన దొడ్డి కొమరయ్య విగ్రహకమిటీచైర్మన్‌సోమురమేష్‌కురుమ, ముఖ్యసలహాదారులు జానాసత్యనారాయణకురుమ,మండల కురుమ సంఘం అధ్యక్షులు సోమ ముత్యాలు,ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ,సోమ గోపాల్,గండు రమేష్,రాము మొదలగువారు.ఈ కార్యక్రమంలో కాసుల రఘునందన్ గౌడ్,ఎండీ.మోయిన్,తుమ్మల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణి



జనసముద్రం రామకృష్ణాపూర్

జంతు ప్రేమికుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఘంధం బాబూరావు ఆధ్వర్యంలో పేదవారికి,కష్టాల్లో ఉన్నవారికి సహాయం చెయ్యాలనే ఉద్దేశంతో మీసాల సోను,కోల శ్రీనివాస్ ల సహకారంతో పేద వారికి ఆరోగ్యం భాగా లేని వారికి కష్టాల్లో ఉన్న వారికి సహాయం చ్యేడం జరుగుతుంది

ఈకార్యక్రమం నెలకు ఒక కుటుంబాన్ని ఎంచుకొని నెలకు సరిపడ నిత్యావసర వస్తువులు ఇవ్వడం జరుగుతుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మనివర్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అసెంబ్లీలో డీలర్ల సమస్య మాట్లాడిన అభినందనలు తెలిపిన రేషన్ డీలర్స్ నాయకులు

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :

బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గారిని మర్యాదగాపూర్వకంగా కలిసిసత్కారం చేయడం జరిగింది అసెంబ్లీలో రేషన్ డీలర్ల గురించి మాట్లాడిన వారికి యాదాద్రి జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు ఎలగల రాజన్న ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకరన్న ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొగలిపాక రమేష్ అన్న జిల్లా గౌరవ అధ్యక్షులు మన్య యాదగిరి అన్న భువనగిరి మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్, తుర్కపల్లి మండల అధ్యక్షులు, మోత్కూర్ మండల అధ్యక్షులు, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు, రామన్నపేట మండల అధ్యక్షులు, గుండాల మండల అధ్యక్షు, ఆలేరు మండల అధ్యక్షులు, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు వివిధ మండలాల నుండి రేషన్ డీలర్లు కూడా పాల్గొనడం జరిగింది .



## దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆహ్వానం

### –ఆహ్వాన పత్రికను అందజేసిన విగ్రహ కమిటీ సభ్యులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.25)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:

తెలంగాణసాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 3వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహవిష్కరణ కార్యక్రమానికి రావాలని కోరుతూ ప్రభుత్వవిప్‌బీర్ల ఐలయ్య కురుమ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ చైర్మన్ సోము రమేష్ కురుమ,ముఖ్య సలహాదారులు జాన సత్యనారాయణ కురుమ,మండల కురుమ సంఘం అధ్యక్షుడు సోమ ముత్యాలు,ప్రధాన కార్యదర్శి గూదే శ్రీశైలం కురుమ,తదితరులు పాల్గొన్నారు.



## రామకృష్ణాపూర్ నుండి స్కూల్ బస్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేత



జనసముద్రం న్యూస్ రామకృష్ణపూర్

రామకృష్ణాపూర్ ఏరియాలోని యువకార్మికులు వారి పిల్లలను మంచిర్యాల పాఠశాలల్లో చదివించడం కోసం పంపడం జరుగుతుంది.ఆ పాఠశాలల యాజమాన్యం బస్సు ఫీజులు ఎక్కువగా వసూలు చేయడం వల్ల కార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారు, సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్స్ వారి పిల్లలకు స్కూల్ ప్రాబ్లం మూలంగా ఏరియా ఆసుపత్రిలో పనిచేయడానికి ముందుకు రాకపోవడం జరుగుతున్నది. కావున ఈ విషయాలతో పాటు యాజమాన్యం గోదావరిఖని,జైపూర్ థర్మల్ ప్లాంట్లలో కార్మికుల పిల్లల కోసం సాధారణ రెంట్ పద్ధతిపై స్కూల్ బస్సులు ఏర్పాటు చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి రామకృష్ణాపూర్ నుండి పిల్లల కోసం ఒక బస్సును ఏర్పాటు చేయగలరని కోరుతు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్ ద్వారా జీ ఎం కి పంపాలని కోరుతూ వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు వెంకటస్వామి,ఫిట్ సెక్రటరీ శ్రీకాంత్ హాస్పిటల్ సిబ్బంది షఫీ,విజయ కుమారి, ధనలక్ష్మి,మల్లీశ్వరి, మానస, రాజేంద్రప్రసాద్,ప్రశాంత్,రమేష్‌తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కొడంగల్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ జన్మదిన వేడుకల .

కొడంగల్ మండల్ మార్చి 25 జనసముద్రం న్యూస్.

సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ మాజీ సర్పంచ్ ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. పూల మాలలు, శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అహ్మద్ ఖాన్, జాహేద్ హుసేన్, షేక్ అహ్మద్, మొహమ్మద్ రహీం, మొహమ్మద్ నబీ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

యాదాద్రిభువనగిరిజిల్లా(మార్చి.25)
జనసముద్రం న్యూస్

వలిగొండ మండలంలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదా లావణ్య శంకర్ గౌడ్ ల అల్లుడు మల్కాజ్ గిరి గౌతమ్ నగర్ డివిజన్ ఇందిరా నెహ్రూ నగర్ లో బొల్లెపల్లి వెంకటేష్ గౌడ్ – నాగమణి దంపతుల కుమారుడు చత్రపతి శివాజీ గౌడ్ – రజని వివాహం సందర్భంగా మల్కాజ్ గిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ డివిజన్ చెందిన సీనియర్ కాంగ్రెస్నాయకులు మోహన్ రాజ్,తుమట్ల వెంకటేష్‌యాదవ్,ప్రవీణ్,రామ్‌చందర్,నాగరాజ్,మణి,దాస్,శంకర్,డికెశ్రీనివాస్,కార్యకర్తలుతదితరులుపాల్గొన్నారు



## బండి సంజయ్ కెసీఆర్ కి బేషరతుగా క్షమాపణ చెప్పాలి డాక్టర్ రాజా రమేష్ బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గం నాయకులు

జనసముద్రం రామకృష్ణాపూర్

మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు, హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని,బండి సంజయ్ నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు తనపై కేసు నమోదు చెయ్యాలని చెన్నూర్ నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ పోలీసు స్టేషన్ ఆఫీసర్స్ కు మంగళవారం రోజున ఫిర్యాదు ఇవ్వడం జరిగింది.

బండి సంజయ్ పైన తగిన చర్యలు తీసుకోవాలని లేని ఎడల తనను ఎక్కడ పడితే అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు.

తెలంగాణకు సెంట్రల్ నుండి నిధులు కేటాయించే ఆలోచన,ధైర్యం లేదు కానీ తెలంగాణ రాష్ట్రన్ని సాధించిన కెసిఆర్ పైన ఇష్టానుసారంగా మాట్లాడడం నీ అవివేకానికి నిదర్శనం అని అన్నారు.మీకు చేతనైతే తెలంగాణకు నిధులు తేవాలని సూచించారు. ఇంకొకసారి కెసీఆర్ ని కానీ బీఆర్ఎస్ పార్టీ పైన కానీ నోరు జారితే ఖబర్ధార్ అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంబగొని సుదర్శన్ గౌడ్,సీనియర్ నాయకులు జాడి శ్రీనివాస్,రామిడి కుమార్,గడ్డం రాజు,టైలర్ రాజు,స్వరూప మాజీ ప్రజాప్రతినిధులు పోగుల మల్లయ్య, ఓదెలు,మహేష్, తిరుపతి,కుమార్,యువ నాయకులు ఆర్నే సతీష్,కొండ కుమార్, రామిడి లక్ష్మీ కాంత్, సత్యనారాయణ,చంద్రకిరన్,సాయి కృష్ణ,దినేష్,క్రాంతి, నస్పూరి శివ,గోనే రాజేందర్, రమేష్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

